


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:20 ఎడిటర్: రాపోలు లింగస్వామి 20-09 -2026 ఆదివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## మామునూర్ విమానాశ్రయానికి రూ.295 కోట్లు..

హైదరాబాద్: వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మామునూర్ విమానాశ్రయం కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి..సేకరించిన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి అప్పగించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కలను సాకారం చేసే దిశగా ఇది ముఖ్యమైన అడుగు అని సీఎం అన్నారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్ నగరంతో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతంలో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటక రంగాలకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు మామునూర్ విమానాశ్రయం కీలక గేట్‌వేగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వరంగల్ సమగ్ర అభివృద్ధిలో మామునూర్ విమానాశ్రయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెరుగైన విమాన రాకపోకలతో హైదరాబాద్‌పై రవాణా ఒత్తిడి తగ్గడంతో పాటు వరంగల్ ప్రాంతానికి దేశ.. విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి, పర్యాటక రంగ విస్తరణ, విద్యా సంస్థలు, ఐటీ మరియు సేవా రంగాలకు కొత్త




అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో వరంగల్ ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు పడుతున్నాయని సీఎం అన్నారు. మామునూర్ విమానాశ్రయం ద్వారా వరంగల్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా, మామునూర్ విమానాశ్రయానికి తగిన పేరును సూచించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విమానాశ్రయానికి పేరు నిర్ణయించే అంశంపై ముందుకు సాగనున్నట్లు తెలిపారు.

## రాపోలు లింగస్వామికి ఉత్తమ సేవా పురస్కారం

### 2026 రక్తదాతలు, సమాజ సేవకుల సేవలకు గుర్తింపుగా పురస్కారం



ఆత్మకూరు, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,సెప్టెంబర్ 19:భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మకూరులో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ ఆర్‌టీఐ, సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత, జ్యోతి ప్రభంజనం పత్రిక సంపాదకులు రాపోలు లింగస్వామికి ఉత్తమ సేవా పురస్కారం?2026 అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.రక్తదానాన్ని ప్రోత్సహించడం,సమాజ సేవలో నిరంతరం ముందుండే వ్యక్తులను గుర్తించి గౌరవించడంలో భాగంగా ఈ పురస్కారాలను ప్రదానం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రమంలో రాపోలు లింగస్వామిని పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.రాపోలు లింగస్వామి మాట్లాడుతూ సమాజ సేవకు లభించే ప్రతి గుర్తింపు మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. రక్తదానం వంటి మానవతా కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఆపదలో ఉన్న వారికిఅండగా నిలవడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ జర్నలిజం, ఆర్‌టీఐ, సామాజిక సేవా రంగాల్లో తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. తన సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం?2026కు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని, ఈ పురస్కారం తన ఖాతాలో మరో గుర్తింపుగా నిలుస్తుందని రాపోలు లింగస్వామి పేర్కొన్నారు.ఇప్పటికే పలు జర్నలిజం, సామాజిక సేవా రంగాల్లో అవార్డులు అందుకున్న రాపోలు లింగస్వామికి మరో పురస్కారం లభించడంపై ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం..

హైదరాబాద్, సెప్టెంబర్ 19: నగరంలో శనివారం సాయంత్రం పలుచోట్ల వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ ప్రాంతాల్లో వర్షంపడటంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అలాగే నాగోల్,ఉప్పల్,రామంతపూర్,రాజేంద్రనగర్ ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది.శంషాబాద్, చంద్రాయణ గుట్ట,బాలాపూర్ ప్రాంతాల్లో కూడా వర్షపు జల్లులు నమోదయ్యాయి.మరోవైపు ఖైరతాబాద్, మాసబ్ ట్యాంక్, నాంపల్లి ప్రాంతాల్లోనూ వర్షం కురవడంతో ఆయా ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. వర్షంతో నగర వాతావరణం చల్లబడింది.ఒక్కసారిగా వర్షం కురవడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం నెలకొంది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచే అవకాశం ఉండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లోనూ వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## మెగా జాబ్ మేళాలో యువతకు ఉద్యోగ ఆఫర్ లెటర్లు



కోదాడ అఖండ హిందుస్థాన్ సెప్టెంబర్ 19.కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సీసీఆర్ విద్యానిలయంంలో యువతకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జాబ్ ఆఫర్ లెటర్లు అందజేశారు.వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేస్తూ వారిని అభినందించారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను ఒకే వేదికపై అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని నింపింది.



## 99శాతం స్వచ్ఛంద సంస్థలకే రాసిచ్చాడు!

ప్రపంచ కుబేరులలో ఒకరైన, బెర్క్‌షేర్ హాత్వే అధినేత వారెన్ బఫెట్ తన భారీ సంపదకు, అత్యంత సాధారణ జీవనశైలికి మధ్య ఉండే వ్యత్యాసంతో ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటారు.ఆయన నికర ఆస్తి విలువ సుమారు 146.6 బిలియన్ డాలర్ల(14లక్షల కోట్లు)గా ఉన్నా.. ఆడంబరాలకు దూరంగా నిరాడంబర జీవితాన్ని గడపడమే ఆయన ప్రత్యేకత. ఈ విశేషాలతో కూడిన పూర్తి వివరాల్లోకి వెళితే..బఫెట్ తన కెరీర్‌లో అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంటూ 96 ఏళ్ల వయసులో బెర్క్‌షేర్ హాత్వే ఛైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఆయన స్థానంలో ఆయన కుమారుడు హోవార్డ్ బఫెట్ కొత్త ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించగా గతేడాదే గ్రెగ్ అబెల్ సీఈఓగా పగ్గాలు చేపట్టారు. దశాబ్దాలుగా సంస్థను విజయవంతంగా నడిపించిన బఫెట్ తాను సాధించిన అపారమైన సంపదకు, తన నివాస స్థానాలకు ఎక్కడా పొంతన లేని విధంగా జీవించడం విశేషం.ఇతర బిలియనీర్లు విలాసవంతమైన భవనాలు, ప్రైవేట్ ఎస్టేట్లను కొనుగోలు చేస్తుంటే బఫెట్ మాత్రం తాను 1958లో కేవలం 31,500 డాలర్లకు కొనుగోలు చేసిన ఒమాహా ఇంటిలోనే దశాబ్దాలుగా నివసిస్తున్నారు. నేడు ఆ ఇంటి విలువ సుమారు 1.4 మిలియన్ డాలర్లకు చేరినా ఆయన ఇల్లు మార్చకుండా అదే సాధారణ ఇంట్లో గడపడం ఆయన వ్యక్తిగత విలువలకు నిదర్శనం. దీన్ని ఆయన తన జీవితంలో అత్యుత్తమ పెట్టుబడులలో ఒకటిగా అభివర్ణించారు. ఒమాహా ఇంటితో పాటు గతంలో ఆయనకు కొన్ని ఇతర ఆస్తులు కూడా ఉండేవి. 1971లో కాలిఫోర్నియాలోని లాగునా బీచ్‌లో ఓ సముద్ర తీర హాలిడే హోమ్‌ను 150,000 డాలర్లు పెట్టి కొనుగోలు చేసిన ఆయన.. తన సతీమణి సునామ్ మరణం తర్వాత 2018లో దానిని దాదాపు 7.47 మిలియన్ డాలర్లకు విక్రయించారు. అలాగే 1986లో 400 ఎకరాల నెబ్రాస్కా వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి.. దానిని తన కుమారుడి సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.తన సంపదలో 99 శాతానికి పైగా స్వచ్ఛంద సేవా సంస్థలకు విరాళంగా ఇవ్వాలని బఫెట్ ఎప్పుడో ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగానే ఇటీవల తన పిల్లల ఫౌండేషన్లకు బిలియన్ల కొద్దీ విలువైన షేర్లను విరాళంగా అందజేశారు. పిల్లలకు వారి కాళ్లపై వారు నిలబడేంత ఇస్తే చాలని నమ్మే ఆయన... భారీ ఆస్తులను వారసత్వంగా ఇవ్వడానికి బదులుగా సమాజహితం కోసమే తన జీవితాన్ని అంకితం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన దానం నాగేందర్

హైదరాబాద్: తెలంగాణ




హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ఎల్లుండి విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఏబీఎన్‌తో దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఖైరతాబాద్ గణేశుడి ఆశీస్సులతో ప్రజాక్షేత్రంలో పోరాడుతానని దానం నాగేందర్ అన్నారు. ఉప ఎన్నికకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఖైరతాబాద్ గణేశుడు ఎలా ఫేమస్ అయ్యాడో.. హైకోర్టు తీర్పుతో దేశ స్థాయిలో తాను కూడా చాలా ఫేమస్ అయ్యానన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఉప ఎన్నిక వస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## మామునూర్ విమానాశ్రయానికి రూ.295 కోట్లు..




హైదరాబాద్, సెప్టెంబర్ 19: వరంగల్‌లో ప్రపంచ స్థాయి విమానాశ్రయం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మామునూర్ విమానాశ్రయం కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి.. సేకరించిన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి అప్పగించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ కలను సాకారం చేసే దిశగా ఇది ముఖ్యమైన అడుగు అని సీఎం అన్నారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్ నగరంతో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతంలో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటక రంగాలకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు మామునూర్ విమానాశ్రయం కీలక గేట్‌వేగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఆదివాసీ పల్లెల్లోకి నల్లా ఎలా వచ్చింది?

ఆ ఊరులో విద్యుత్తు లేదు, రహదారీ లేదు, అంగన్‌వాడీ లేదు. కానీ? ఇంటి ముందే నల్లా ఉన్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అశ్వాపురంపాడు గిరిజన ఆవాసంలో మేం ఫీల్డ్ విజిట్ చేస్తున్నాం.దట్టమైన అటవీ ప్రాంతంలోని ఆ పల్లెలో 30కుటుంబాలకు చెందిన 125మందిగుత్తికోయ ఆదివాసీలు నివసిస్తున్నారు. 'మాకు కరెంట్ లేదు? రహదారి లేదు? మా పిల్లలకు అంగన్‌వాడీ బడి కూడా లేదు?' అని ఒక మహిళ తన బాధలను చెప్పింది.తాగునీరు ఉన్నదా?అని అడిగాం. అప్పుడే ఒక యువకుడు ముందుకొచ్చాడు. 'నీళ్లకు లోటులేదు? వాటి వల్లనే మేం ఈ మాత్రం జీవిస్తున్నాం' అని తెలిపాడు. ఆ మాట మమ్మల్ని ఒక్క క్షణం ఆపింది. మీకు నీళ్లు ఎలా వస్తున్నాయి? అని అడిగాం. అతను పక్కనే ఉన్న నల్లాను చూపించాడు. మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని తెలిపాడు.మారుమూల గిరిజన పల్లెలో కూడామిషన్ భగీరథ పైపులద్వారా ప్రతి ఇంటికీ రోజుకు రెండు సార్లు నీళ్లు వస్తున్నాయి. అడవిలో మిగిలిన అన్ని చీకట్ల మధ్య ఆ చిన్న నల్లా ఒక పెద్ద వెలుగులా అనిపించింది. ఎందుకంటే? తాగునీరుఅంటే దాహం తీర్చే నీరు మాత్రమే కాదు.అది ఆరోగ్యం, అది సమయం. అది మహిళల శ్రమకు విముక్తి. అది పిల్లల బాల్యం. అది ఒక కుటుంబం తన గౌరవంతో జీవించే అవకాశం. తెలంగాణలోని అనేక మారుమూల, గిరిజన ప్రాంతాల్లో తాగునీటి కోసం మహిళలు, పిల్లలు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి.కొన్ని చోట్ల బావులు,వాగులు,చెలిమెలే ఆధారం.వేసవిలో అవి ఎండిపోతే పరిస్థితి మరింత దారుణంగా మారేది.నీరుదొరికినా అదితప్పనిసరిగా సురక్షితమైన నీరు అవుతుందనే నమ్మకం ఉండదు. వాగుల్లో ప్రవహించే నీటిలోనే పశువులు తిరుగుతుంటాయి.అదే నీటిని ప్రజలు వడకట్టుకుని, మరిగించి లేదా కొన్నిసార్లు ఎలాంటి శుద్ధి లేకుండానే తాగాల్సి వచ్చేది. నీటి కోసం వెళ్లే ప్రతి ప్రయాణమూ అంటే ఒక మహిళకు గంటల సమయం.ఆమె ఆ సమయాన్ని కోల్పోతే కుటుంబ ఆదాయానికి,పిల్లల చదువుకు, తన ఆరోగ్యానికి నష్టం. అందుకే ఇంటి ముందుకు వచ్చే సురక్షితమైన నీటి నల్లా ఒక మౌలిక సదుపాయం మాత్రమే కాదు,సామాజిక మార్పుకు ఒక తొలి అడుగు.తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన, స్థిరమైన పైపుల తాగునీటిని అందించేందుకు భారీ స్థాయిలో మిషన్ భగీరథ పథకాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు. 2016 ఆగస్టు 7న ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటిబండలో మిషన్ భగీరథను అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వ్యక్తికీ రోజుకు 100 లీటర్ల చొప్పున శుద్ధి చేసిన నీటిని అందించడం, ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇవ్వడం దీని ప్రధాన లక్ష్యాల్లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కోసం కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు, వాటి ఉపనదులు, ప్రధాన జలాశయాలను నీటి వనరులుగా ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మిషన్ భగీరథ వెబ్‌సైట్ ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టు పరిధిలో 23,861 గ్రామీణ ఆవాసాలు, 54.61 లక్షల గ్రామీణ గృహాలు ఉన్నాయి. మొత్తం పైపులైన్ నెట్‌వర్క్ సుమారు 1.50 లక్షల కిలోమీటర్లు. 2021 తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ ప్రకారం రాష్ట్రంలోని 24,028 గ్రామీణ ఆవాసాలు మిషన్ భగీరథ ద్వారా పైపుల నీటి సరఫరా పరిధిలోకి వచ్చాయి.ప్రభుత్వ గణాంకాలు ప్రకారం మిషన్ భగీరథ ద్వారా 2023-24లో 23,960 హ్యాబిటేషన్లను కవర్ చేసింది. ఇదేమీ ఒక చిన్న నీటి పథకం కాదు. ఒక రాష్ట్రం మొత్తాన్ని నల్లాలతో అనుసంధానించాలనే అరుదైన భారీ ప్రయత్నం. అడవుల్లోని ఆవాసాలకు నీరు చేరడం? అంత సులభం కాదు.మారుమూల గిరిజన ఆవాసాలకు పైపులు వేయడం మైదాన ప్రాంత గ్రామాలకు చేసినంత సులభం కాదు. కొండలు, అడవులు. వాగులు.రోడ్లు లేని మార్గాలు. చిన్న ఆవాసాలు. కొన్నిచోట్ల ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానం చేయడం సాధ్యం కాకపోవడంతో ప్రత్యామ్నాయ నీటి వనరులు, స్థానిక నీటి సరఫరా వ్యవస్థలు అవసరమవుతున్నాయి. 2020లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల మండలంలోని రాళ్లాపురం గుత్తికోయ ఆవాసానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు అందడం ప్రత్యేకంగా వార్తల్లోకి వచ్చింది. ఆ సమయంలో ఆ ఆవాసాన్ని రాష్ట్రంలో పైపుల తాగునీరు పొందిన తొలి గుత్తికోయ ఆవాసంగా పేర్కొన్నారు. అదే సమయంలో మరో అసంపూర్ణ కథను కూడా ఉన్నది.అశ్వాపురంపాడులో ప్రాథమిక పాఠశాలగానీ, అంగన్‌వాడీ కేంద్రం గానీ లేదు.దీంతో అక్కడి 25మంది చిన్నారులు ప్రాథమిక విద్యకు, పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. అభివృద్ధి ఒకేసారి అన్ని తలుపుల్ని తట్టలేదు. ఇది మన ప్రభుత్వాలకూ, అధికార వ్యవస్థకూ ఒక ముఖ్యమైన పాఠం.ఒక గిరిజన ఆవాసానికి నీరు అందించడం గొప్ప విషయం. కానీ అదే కుటుంబం రాత్రిపూట చీకట్లో ఉంటే? పిల్లలు బడికి వెళ్లడానికి రహదారి లేక ఇబ్బంది పడితే?చిన్నారులకుఅంగన్‌వాడీ లేకపోతే?అప్పుడు నీటినల్లా ఒక మంచి ప్రారంభం మాత్రమే. సంపూర్ణ అభివృద్ధి కాదు. మిషన్ భగీరథలాంటిభారీ పైపులనీటి వ్యవస్థలను నిర్మించడంఒక దశ. వాటిని నిరంతరంపనిచేసేలా చేయడంమరో పెద్దబాధ్యత. ప్రభుత్వాలు దశలవారీగా అభివృద్ధిని కొనసాగించాలి.ప్రభుత్వం విద్యుత్తు, రహదారి, అంగన్‌వాడీ ఏర్పాటుపై దృష్టి సారించాలి.2026 మార్చిలో ఆదిలాబాద్,కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనే 141 ఆవాసాలను తాగునీటి కొరతకు గురయ్యే ప్రాంతాలుగా అధికారులు గుర్తించినట్టు నివేదికలు చెప్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో కొన్ని గిరిజన ప్రాంతాల్లో వాగులు, చిన్న నీటి ప్రవాహాలు ఎండిపోయే దుస్థితిని మా ఫీల్డ్ విజిట్‌లో గుర్తించాం.

## వినాయక చవితి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయం

### గణనాథుని దగ్గర ఘనంగా అన్నదాన కార్యక్రమం



జ్యోతి ప్రభంజనం, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రుడా మేస్త్రి నగర్ శ్రీరామ్ నగర్ (ఏ) శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవ ఆలయము వద్ద నెల కోల్ప బడినటువంటి గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించినటువంటి ఆలయ ధర్మకర్త నేమూరి నరేష్ గౌడ్, దంపతులు1000 మంది కి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది ఈ అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు కమిటీ బస్తీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ కమిటీ సభ్యులు నేమూరి నరేష్ గౌడ్, సింగారం మల్లేష్, సురిగి లక్ష్మణ్ గౌడ్, బూసిరెడ్డి మల్లారెడ్డి, బద్రి వెంకట రమణయ్య, కోలా శ్రీనివాస్ గౌడ్, సిద్ధం సంతోష్, బుట్ట బాబురావు, రాజేష్, కన్నా,బాలరాజ్, మల్లికార్జున్,తదితరులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హాజరు



హాయత్‌నగర్, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 19:హాయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్‌లోని స్వామి శంకర్ ఫంక్షన్ హాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు చేయించుకోవాలని సూచించారు.శ్రీధర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పలువురు ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు




హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం,ప్రతినిధి, సెప్టెంబర్ 19:వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో చిన్నారులు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు అందంగా అలంకరించిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుడికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు హైదరాబాద్‌లోని నిమజ్జన ప్రదేశానికి భక్తిశ్రద్ధలతో తీసుకువెళ్లారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో పరిసర ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల గణపతి నామస్మరణలు, చిన్నారుల సందడితో ప్రాంతం కళకళలాడింది.

## స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా పూజలు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19,(జ్యోతి ప్రభజనం ):మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టంల శ్రీశైలం దంపతులు స్వామి వివేకానంద యూత్ గణనాథునికి శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. ప్రతి ఏటా వినాయక చవితి వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటామని అన్నారు. భక్తిశ్రద్ధలతో పాటలు భజన కార్యక్రమాలు కోలాటలు నిర్వహిస్తామని తెలిపారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రామకృష్ణ, భాస్కర్, బన్నీ,ప్రణతి, లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాధునికి పూజలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19,(జ్యోతి ప్రభజనం ): మహేశ్వరం మండల పరిధిలోని మొహబ్బత్ నగర్ గ్రామానికి చెందిన యాట బాబయ్య దంపతులు విగ్నేశ్వరునికి ఘనంగా శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబయ్య మాట్లాడుతూ..ప్రతి ఏటా వినాయక చవితి వేడుకలు జరుపుకుంటామని అదేవిధంగా భక్తిశ్రద్ధలతో పాటలు భజన కార్యక్రమాలు కోలాటలు నిర్వహిస్తామని అన్నారు. బాగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అదేవిధంగా విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాబయ్య దంపతులు స్వరూప, వంశీ,రవళి, యూత్ సభ్యులు,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీనుగురాల పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ

దేవరకద్ర,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 19:.దేవరకద్ర మండలంలోని జీనుగురాల



ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలోని విద్యార్థులందరికీ గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మసాయిలు, ఉపసర్పంచ్ పి.నరహరిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమ్మ సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులను అందజేస్తున్నదని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా ధరించి పాఠశాలకు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృా.వేంకటేశ్వరాచారి, ఉపాధ్యాయులు జి. అశోక్ కుమార్, బాదేపల్లి విజయలక్ష్మి, పూడూరు నాగరాజు, భీంపల్లి శ్రీకాంత్, జి.విద్యాధర్ రెడ్డి, టి.విజయలక్ష్మి, గ్రామ పెద్దలు యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీ వినాయక చవితి వేడుకల్లో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు



సరూర్‌నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 19:శ్రీ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెం.5, లేన్ నెం.3లో సరూర్‌నగర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ కూచిపూడి అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గండు ధనం రెడ్డి, ఉపాధ్యక్షులు మునగాల నరేష్, ప్రధాన కార్యదర్శి పీవీఎస్ ప్రసాద్, ఆలయ వైస్ చైర్మన్ శాంతి ప్రసాద్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై నృత్య ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలోతులసి కృష్ణమూర్తి,సోమ వెంకట్,గుంత ప్రవీణ్,గంటి శంకర్,సంతోష్, సుబ్రహ్మణ్యం, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాంపల్లి అంగన్వాడీ కేంద్రం లో పోషకాల వారోత్సవాలు

రాజేంద్ర నగర్ సెప్టెంబర్ 19/పజ్యోతి ప్రభంజనం సూపర్వైజర్ పద్మజ,కోమల్, లు ముఖ్యఅతిధిలుగా



వచ్చి తల్లులకు పిల్లలకు పోషకాల ప్రాముఖ్యతను వివరించారు, ఈ కారిక్రమములో టీచర్ జయశ్రీ ,రత్నా, సంగీత, సుమిత్ర, కల్పన, సహాయకురాలు సుశీల మరియు గర్భిణుల బాలింతలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# శాంతి ఐక్యతలతోనే సమాజ ప్రగతి

**– ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యత**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): లోకకల్యాణం మానవాళి శాంతి ఐక్యతలే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుంచి తిరుపతి వెంకటేశ్వరస్వామి క్షేత్రం వరకు సుమారు 600 కిలోమీటర్ల మేర చేపట్టిన 'భద్రాద్రి రాముడు టు గోవిందుడు' పాదయాత్ర బృందానికి భద్రాద్రి జిల్లా సరిహద్దులో శనివారం మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ఘనంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సర్వజనుల సంక్షేమం మానవ సమాజంలో శాంతి నెలకొనాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక సాధనతో పాటు సమాజ హితం కోసం ప్రతిరోజూ ఒక చెట్టు నాటుతూ వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడం గొప్ప పర్యావరణ స్పృహకు నిదర్శనమని కొనియాడారు. భక్తిభావానికి సామాజిక స్పృహను జోడించి చేపట్టిన ఈ మహత్తర కార్యం ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి,



వై.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మురళి, సనత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షగత్తె

పుట్టింటి ఆస్తి నీడలో పెరిగిన గర్వం,
మెట్టినింటి గడప దాటగానే అహంకారమైంది.
బంగారు నగలు ఒంటినిండా మెరిసినా,
మాటల్లో మాత్రం ముళ్లే మొలిచాయి.
పుట్టింటి సంపద తనదేనని భావించి,
మెట్టినింటి మనుషులను తక్కువ చేసింది.
ధనం తనకు కవచమని మురిసిపోయింది,
అదే ధనం బంధాలకు గోడగా మారింది.
బంగారు పల్లకిలో కూర్చున్నా,
మనసుకు మాత్రం నేలపై చోటు దొరకలేదు.
ఇల్లు పెద్దదైనా హృదయం చిన్నదైతే,
ఆ గడపలో సంతోషం నిలవదు.
ఆస్తి ఎంత ఉన్నా ఆప్యాయత కొనలేం,
అధికారం ఉన్నా అనురాగం ఆజ్ఞ వినదు.
గర్వంతో పలికిన ప్రతి మాట,
తిరిగి గుండెల్లో ప్రతిధ్వనించే శూన్యమవుతుంది.
పుట్టింటి ధనం కాపాడగలదేమో,
కానీ మెట్టినింటి బంధాన్ని కాపాడలేదు.
చేతుల్లో బంగారం నిండినా,
కళ్లలో నిద్ర మాత్రం కరువైంది.
నాలుగు గోడల మధ్య రాజ్యమే ఉన్నా,
మనసులో మాత్రం ఒంటరితనం రాజ్యమేలింది.
ఇతరులను చిన్నచూపు చూసిన క్షణం,
తన విలువనే తానే తగ్గించుకుంది.
అహంకారం అన్నది నిండిన పాత్ర కాదు,
అడుగడుగునా ఖాళీ చేసే పాత్ర.
చివరికి సంపదలన్నీ చుట్టూ ఉన్నా,
శాంతి కోసం అరచేతులు చాచాల్సి వచ్చింది.



బంగారు పల్లకిలో ప్రయాణించినా,
మనశ్శాంతి లేనివాడు భిక్షగత్తెతో సమానం.
సంపద కాదు,
సంస్కారమే నిజమైన ఆభరణం,
ప్రేమను పంచిన హృదయమే నిజమైన రాజ్యం.
రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# గ్రామాలలో బెల్టుషాపులలో మద్యం అమ్మకాలపై సర్పంచ్‌ల ఆందోళన

**బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు వివరణ**

దేవరకద్ర జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 19:.ప్రతి 45 రోజులకు ఒకసారి మండల స్థాయిలో సర్పంచ్ లు,సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో శనివారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల పరిధిలోని పలువురు గ్రామాల సర్పంచులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం,తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలపై సర్పంచులు



అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సర్పంచులు కోరారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న సమస్యలను అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపులపై సర్పంచ్ ల ఆందోళన ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో బెల్ట్ షాపులు ఉదయం 5 గంటల నుంచే ప్రారంభమై అర్ధరాత్రి వరకు



కొనసాగుతున్నాయని సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.బెల్ట్ షాపుల కారణంగా గ్రామాల్లో యువత మద్యానికి బానిసవుతున్నారని పేర్కొన్నారు.బెల్ట్ షాపులను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచులు అధికారులను కోరారు.బెల్ట్



షాపులు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు.అనంతరం.వివిధ శాఖలఅధికారులు.మాట్లాడారు.ఈ.కార్యక్రమంలో.స్పెషల్.అధికారి. బాలమని డిప్యూటీ తహసీల్దర్.దీపికా.వివిధ గ్రామాల సర్పంచులు.తదితరులు.పాల్గొన్నారు..

# శివాలయం ఆనవాళ్లు ఉన్న స్థలంలో శివాలయాన్నే నిర్మించాలని ..

**గ్రామపంచాయతీ కార్యాలయం వద్దపంచాయతీ సెక్రెటరీ వినతిపత్రం..**

తుంగతుర్తి సెప్టెంబర్ 19..తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనితిరుమలగిరి మండలంలోనితొండ గ్రామ ప్రజలు గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలోని 353 సర్వే నంబర్లో 16గుంటల ప్రభుత్వ భూమి ఉండగా అందులో శివుని ఆనవాళ్లు కలిగిన నంది, సూర్యుడి, వినాయక, సప్తమంత్రికుడి విగ్రహాలు ఉన్నాయని జిల్లా పురావస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ గ్రామాన్ని సందర్శించి కాక తీయుల పరిపాలనలోని ప్రతాపరుద్రుడి కాలం నాటివని చెప్పారన్నారు ఇంతటి చరిత్ర కలిగిన స్థలంలో మహిళా సంఘము భవనం కానీ మరేదైనా భవనం నిర్మించకుండా శివాలయం మాత్రమే నిర్మించాలన్నారు.లేనట్లయితే ఆందోళన చేసి మహిళా సంఘ భవన నిర్మాణాన్ని అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో గౌడుగు రమేష్,ఓడపెల్లి వెంకన్న, వేల్పుల బంగారి,చింతకింది సోమనారాయణ,కందుకూరు లక్ష్మయ్య, చింత కింది వాసు, గౌడుగు నవీన్, చిత్తలూరు బిక్షం.ఎళ్ళాంలా సోమక్క,



ఓడపెల్లి సాయమ్మ, నిమ్మల ముత్తమ్మ,కొత్త ముత్తమ్మ తొట్ల అంజమ్మ, వడ్లకొండ మంగమ్మ,చిత్తలూరి మంజుల,చిత్తలూరు స్వరూప, తొట్ల రేణుక, ఎల్లనీల లక్ష్మి,చిత్తలూరు యాదమ్మ, ముత్యాల విజయ,ముత్యాల హైమ, సారికొల్ల గంగమ్మ,భూతం శోభ, వేల్పుల అంజమ్మ, కందుకూరి కనకమ్మ, రెడ్డిమల్ల దేవకమ్మ, ఓడపెల్లి సోమరాములు, వేల్పుల కొండమ్మ తదితర గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కిష్టాపురం 2వ కాలువ గండిని తక్షణమే పూడ్చాలి

అనంతగిరి సెప్టెంబర్ 19..నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి అనంతగిరి మండలం: కిష్టాపురం 2వ కాలువకు గండి పడి నాలుగు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.కాలువకు గండి పడటంతో నీరు వృథాగా ప్రవహిస్తూ, సాగునీటిపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు అవసరమైన సాగునీరు సక్రమంగా అందక రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోంది.రైతుల సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి కిష్టాపురం 2వ కాలువకు పడిన గండిని వెంటనే పూడ్చి, నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలి. అలాగే నాలుగు రోజులుగా సమాచారం ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేస్తున్నాము.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇకనైనా స్పందించి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నామ.చింతకుంట్ల సతీష్భారతీయ జనతా పార్టీ



అనంతగిరి మండల అధ్యక్షులు.

# గణేశుని నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..**

తుంగతుర్తి సెప్టెంబర్ 19..తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనినూతనకల్ పట్టణంలోని నాగం అనిల్ రెడ్డి గారి నివాసం వద్ద వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న భక్తులు ఈ సంవత్సరం ఇంకా అధిక సంఖ్యలో గణనాథుని విగ్రహాలతో ప్రతి వీధిలో ఘనపయ్య పాటలతో ముస్తాబవుతున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రతిరోజు ధూపదీప నైవేద్యాలు మంగళహారతులు పులిహోర ఉండ్రాలతో గుగ్గిళ్ళతో భక్తులను అలరిస్తూ మైమరిపిస్తున్న గణనాథుని పాటలతో మారుమోగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలనే చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి , మాజీ ఎంపీపీ భూ రెడ్డి కళావతి



సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ,జిల్లా నకిరేకంటి వెంకన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, నకరికంటి మధు , కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**– నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**– ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ వెంకన్నబాబు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలు ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా బెదిరింపులు దాడులు అక్రమ కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.రౌడీషీటర్లు తమ గత నేర చరిత్రను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవిస్తూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని డీఎస్పీ వెంకన్నబాబు స్పష్టం



చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు సురేష్, సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, ఉమా, సారంగపాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**– భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**
**– డిజిటల్ భూ రీ సర్వే పనుల పరిశీలన**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. భద్రాద్రి



జిల్లాలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరికరాలను వినియోగిస్తూ చేపడుతున్న డిజిటల్ భూ రీ సర్వే ప్రక్రియను బూర్గంపాడు మండలంలోని పినపాక పట్టీ నగర్ రెవెన్యూ విలేజ్ అంజనాపురం ప్రాంతంలో డిజిటల్ భూ రీ సర్వే పనుల జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సర్వేలో అనుసరిస్తున్న విధానం భూముల కొలతలు వివరాల నమోదు తదితర అంశాలను బూర్గంపాడు తహసీల్దార్ ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే పనుల పురోగతిపై సమీక్షించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత లైసెన్సు సర్వేయర్లు యుగేందర్, అనూష లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో 118 సర్వే నెంబర్ లో 1863 ఎకరాలకు గాను 1698 ఎకరాలు రీ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కు సర్వేర్లు తెలియజేశారు. అటవీశాఖకు సంబంధించిన భూములు సుమారు 200 ఎకరాలు ఉండగా వాటికి అనుమతులు వస్తే సరిహద్దులు సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక రైతులు తమ్మినేని వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, కొట్టే వెంకటేశ్వర్లు, భానోత్ రాజు, దాసరి ఆదినారాయణ జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి భూ రీ సర్వేకు సంబంధించి వారి అభిప్రాయాలు సమస్యలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న రీ సర్వే ద్వారా భూముల వివరాలు మరింత కచ్చితంగా నమోదు కావడంతో పాటు భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.అధికారులు సర్వే సిబ్బంది



రైతులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రీ సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పినపాక పట్టీ నగర్ సర్పంచ్ బాణోత్ పద్మ, ఉప సర్పంచ్ వెంకటరమణ, అధికారులు, సిబ్బంది స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల కరెంట్ అంటున్నారు.. రైతుల పొలాల్లో కరెంట్ ఎక్కడ?

**రైతుల విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

మహేశ్వరం, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 19:రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి ఆరోపించారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.పంటలకు సాగునీరు అందించడంలో విద్యుత్ కీలకమని, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ఒకవైపు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటిస్తుండగా.. మరోవైపు రైతులు విద్యుత్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోందని ప్రశ్నించారు.గతంలో తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ విధానం అమలు చేసినట్లు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ సంస్థకు సమర్పించిన డిస్కమ్‌ల పత్రాల్లో నమోదైందని సామ మహేందర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన వివరాలను మండలాలు, గ్రామాల వారీగా ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.రైతులకు వాస్తవంగా ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఎన్ని గంటలు అంతరాయాలు ఏర్పడుతున్నాయి, అంతరాయాలకు



కారణాలేమిటి, రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.ప్రచార ప్రకటనల్లో కాకుండా పొలాల్లోని వ్యవసాయ మోటార్లు నిరంతరం పనిచేసేలా నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ బాధ్యత అని సామ మహేందర్‌రెడ్డి అన్నారు.

# వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**– దేవాలయ ఆలయ పునః నిర్మాణాలు నాణ్యతతో పూర్తిచేయాలి**
**– భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా శాంతియుతంగా సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి లాంచీలు బారికేడింగ్ లైటింగ్ సీ.సీ కెమెరాల పర్యవేక్షణ తాగునీరు వైద్య బృందాలు గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్, డీఎస్పీ అరుణ్ కుమార్ లకు సూచించారు. ఈ నెల 24, 25, 26వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్ రెవెన్యూ రవాణా వైద్య ఆరోగ్య అగ్నిమాపక అటవీ ఇరిగేషన్ దేవాదాయ పంచాయతీ శాఖల అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అదించాలని జిల్లా



కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని ప్రణాళికా బద్దంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భక్తులకు గణేశ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్ పోలీస్



శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు. జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.దేవాలయ నిర్మాణ పనులు పరిశీలన..దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం చిత్రకూట మండపం పరిసరాలను, గోశాల ప్రాంతాన్నీ అన్నదాన సత్రం విస్తా కాంప్లెక్స్ శివాలయానికి వెళ్లే మార్గం రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను ఆలయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని తెలియజేసారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్ఠంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, డీఎస్పీ అరుణ్ కుమార్, పంచాయతీ ఈఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈవో దామోదర్ రావు, ఏం.వీ.ఐ సంఘం వెంకట పుల్లయ్య, ఇరిగేషన్ ఏఈఈలు రవితేజ, గణేష్, ఐ.టీ.సీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడితో పర్యావరణ పరిరక్షణకు పిలుపు!

**వికాస్ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా స్వీయ నిమజ్జనం**
**విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడమే లక్ష్యం,**

హస్తినాపురం ,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్19:వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ బీఎన్ రెడ్డి నగర్‌లోని వికాస్ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాన్ని పాఠశాల ప్రాంగణంలోనే స్వీయ నిమజ్జనం చేసి సమాజానికి చక్కటి సందేశాన్ని అందించారు.భక్తితో పాటు బాధ్యత.. ఇదే నిజమైన పండుగ!విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా స్వీయ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. మట్టి విగ్రహాలను వినియోగించడం, వాటిని ఇంటి వద్ద లేదా పాఠశాల ప్రాంగణంలోనే నిమజ్జనం చేయడం ద్వారా చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులు కలుషితం కాకుండా కాపాడవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పండుగ అనేది కేవలం సంబరాలకే పరిమితం కాకుండా ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేసే సందర్భం కావాలి అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.చిన్నారుల చేతుల్లోనే పర్యావరణ భవిష్యత్తుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఐనేని జయంత్ రావు,



డైరెక్టర్ బడే రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ పాకాల నాగేశ్వర రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం పాఠశాలల బాధ్యత అని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రకృతి పరిరక్షణ విలువలను పిల్లల్లో పెంపొందిస్తే, వారు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.మట్టి



విగ్రహం.. ప్రకృతికి రక్షణ కవచంప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందుకే సహజసిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు సూచించారు."వినాయకుడిని భక్తితో పూజిద్దాం.. ప్రకృతిని బాధ్యతతో కాపాడుదాం" అనే సందేశంతో విద్యార్థులు నిర్వహించిన స్వీయ నిమజ్జనం పలువురిని ఆకట్టుకుంది.వినాయక చవితి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడమే కాకుండా, సమాజానికి కూడా ఒక ఆదర్శంగా నిలిచింది. పండుగల సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ సంబరాలు నిర్వహించవచ్చని విద్యార్థులు తమ ఆచరణ ద్వారా నిరూపించారు.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501**, PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**